3. The intending purchasers/bidders please visit **https://bankofmaharashtra.in** or **https://www.bankeauctions.com** for E-Auction Tender Documents containing online E-Auction bid form, Declaration, General Terms and conditions of online auction sale. For details in this regard, kindly contact **Shri.Rajendra Borse, Mob – 9730000522, E-mail: rajendra.borse@mahabank.co.in** of **Bank of Maharashtra** or **Mr.Hareesh Gowda, Mobile No.+91-9594597555, E-mail : support@bankeauctions.com or hareeshgowda@c1india.com of M/s.C1 India Pvt. Ltd. (online service provider).**
4. The intending purchasers /bidders are required to get themselves registered on **https://www.bankeauctions.com** for participation in the bid process.
5. The property under Auction can be inspected on **08.08.2019 from 11.00 a.m. to 5.00 p.m.** To the best of knowledge and information of the Bank, there are no encumbrances on the said properties. However, intending bidders should make their own independent enquiries regarding the encumbrances, title of properties put on auction and claims/ rights/ dues/ affecting the property, prior to submitting their bid. This advertisement does not constitute and will not be deemed to constitute any commitment or any representation of the Bank. The Bank shall not be responsible in any way for any third party claims / rights / dues.
6. It shall be the responsibility of the interested bidders to inspect and satisfy themselves about the property before the submission of the bid. The measurement of property is approximate and mentioned as per available records. However, bidders are requested to personally verify at site and also from the records of the Revenue Authorities prior to participating in e-auction. Bank will not be responsible for any claim in respect of area of property.
7. The intending purchasers/bidders are required to deposit EMD amount either through NEFT / RTGS in the **Account No.60025881299, Name of the A/c. : G/L Administrative, Name of the Beneficiary : Bank of Maharashtra, IFSC Code : MAHB0000002** or by way of demand draft drawn in favour of Bank of Maharashtra and shall be payable at Mumbai. The payment details should mention the Lot No. & Property Code under auction.
8. Bidders shall hold a valid email ID as all the relevant information from Bank and allotment of ID & Password by E-Auction Vendor, may be conveyed through e-mail ONLY.
9. The intending bidder should submit the evidence for EMD deposit like UTR number alongwith Request Letter for participation in the E-auction, and self-attested copies of (i) Proof of Identification (KYC) viz., Voter ID Card / Driving License / Passport / Aadhaar Card, Current Address – Proof for communication, (iii) PAN Card of the bidder, (iv) Valid email ID, (v) Contact Number (Mobile / Landline) of the bidder etc., to the Office of Asst.General Manager of Bank of Maharashtra, Mumbai Zone on or before **21.08.2019,** latest by 5.00 p.m. on the address and contact details as mentioned above. Scanned copies of the Original of these documents shall also be submitted to **https://www.bankeauctions.com** after getting registration.
10. Names of Eligible Bidders, will be identified by Bank of Maharashtra, Mumbai Zonal Office, Janmangal, 2nd Floor, 45/47, Mumbai Samachar Marg, Fort, Mumbai to participate in online E-Auction on the portal **https://www.bankeauctions.com**.
11. The Earnest Money Deposit (EMD) of the successful bidder shall be retained towards part sale consideration and the EMD of unsuccessful bidders shall be refunded. The Earnest Money Deposit shall not bear any interest. The successful bidder, on acceptance of bid price by the Bank, shall have to deposit 25% of the sale price inclusive of Earnest Money Deposit (EMD), immediately i.e. on the same day or not later than next working day, as the case may be, and the balance of the sale price on or before 15th day of Sale. Default in deposit of amount by the successful bidder would entail forfeiture of the whole money already deposited and property shall be put to re-auction and the defaulting bidder shall have no claim/ right in respect of property / amount.
12. It shall be the responsibility of the successful bidder to remit the TDS @ 1 % as applicable u/s.194 1-A if the aggregate of the sums credited or paid for such consideration is Rs.50.00 lakhs or more. TDS should be filed online by filing form 26QB & TDS Certificate to be issued in form 16B. The purchaser has to produce the proof of having deposited the income tax into the government account within 15 days of e-auction.
13. The prospective qualified bidders may avail online training on E-Auction prior to the date of e-auction. Neither Bank of Maharashtra nor E-Auction Vendor will be held responsible for any Internet Network problem/ Power failure/ any other technical lapses/ failure etc. In order to ward-off such contingent situation the interested bidders are requested to ensure that they are technically well equipped with adequate power back-up etc. for successfully participating in the e-Auction.
14. The successful bidder/purchaser shall bear the applicable stamp duties / additional stamp duty / transfer charges fee etc., and also all the statutory / non-statutory dues, taxes rates assessment charges, fees etc. owing to anybody.
15. The Bank is not bound to accept the highest offer and has the absolute right to accept or reject any or all offer(s) or adjourn/ postpone / cancel the E-Auction or withdraw any property or portion thereof from the auction proceedings at any stage without assigning any reason therefor.
16. The Sale Deed will be issued in the name of the purchaser(s) / applicant (s) only and will not be issued in any other name(s).
17. The Physical possession of the property shall be handed over to the Successful bidder only after execution of Sale Deed. The Bank shall neither be responsible for any delay in this regard nor liable for payment of any interest on the deposited amount.
18. The Bank shall not be responsible for payment of any interest on deposited amount or any Stay or Cancellation or Modification due to any Court Order.
19. This Notice is also being issued in Vernacular language. In case of any question pertaining to interpretation, the English version shall be final.

For information in respect of the above property, you may contact **Mr. Rajendra Borse, Assistant General Manager:9730000522 or Ms Nidhi Mishra, Branch Manager, Pantnagar Branch: 022-25015777**

Date : 24.07.2019
Place : Mumbai

(Rajendra Borse)
Assistant General Manager
Bank of Maharashtra, Mumbai Zone

పచ్చదనమే ప్రగతి మెట్టు

- ఆ దిశగా నిధులు మంజూరు.. పదోన్నతులు ● గ్రామ పంచాయతీలకు హరిత లక్ష్యాలు ● హరితహారానికి రూ. 250కోట్లు కేటాయింపు ● 65 కోట్ల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో పచ్చదనం పెంపొందించే బాధ్యతలను పంచాయతీరాజ్ నూతన చట్టం సర్పంచ్‌లకే అప్పగించింది. ఉపాధి హామీ నిధుల నుంచి ప్రభుత్వం ఈ ఏడాది హరితహారం కార్యక్రమానికి రూ.250కోట్లు కేటాయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,751 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు మొక్కల పెంపకం కోసం నర్సరీల చేశారు. ఈ ఏడాది 65 కోట్ల మొక్కలు నాటించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా ప్రతీ పంచాయతీకి టార్గెట్లు పెట్టింది. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులకూ ఈ బాధ్యతలు అప్పగించింది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పదవి నుంచి తప్పించేలా తీసుకున్న నిర్ణయం కూడా అమల్లోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోనుంది. ఇకపై సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్య దర్శులు విధిగా హరితహారం, పారి శుధ్యం, జల సంరక్షణ వంటి అంశా లపై శ్రద్ధ పెట్టేవిధంగా చర్యలు తీసుకుంటోంది. హరితహారంలో భాగంగా గ్రామ పంచాయతీల్లో నాటిన ప్రతీ మొక్కనూ బతికి తీరాల్సిందే. ఇంకుడు గుంతలను తవ్వించి వర్షపునీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల స్థాయి పెంచే బాధ్యతను కూడా సర్పంచ్ భుజస్కందాలపైనే పెట్టింది. హరిత హారం ప్రణాళికలో భాగంగా గ్రామాల్లో ప్రజలు కోరిన మొక్కలనే వారికి అందజేసేలా నర్సరీల్లో పెంపకం చేపట్టే విధంగా పంచాయతీలకు స్వేచ్చను సైతం కల్పించింది. స్థానిక వాతావరణ పరిస్థితులు, నేల స్వభావం, భూ సార పరీక్షలు జరిపించి వాటి ఫలితాలకు తగ్గట్టుగా ఏపుగా పెరిగే మొక్కలనే ఎంపిక చేయాల్సిందిగా ఆదేశించింది. వీటిలో భాగంగా ఆరు రకాల పండ్ల మొక్కలు ఎంపిక చేసింది. వీటిని ప్రతీ ఇంటికి సరఫరా చేయడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను క ూడా ఆ ఇంటి యజమానే తీసుకునేలా జీపీలకు అధికారాలు కల్పించింది. నాటిన మొక్క ఎండిపోతే ఆ ఇంటి యజమానిపై జరిమానా విధించడం, ఆస్తిపన్ను రెండింతలు పెంచి వసూలు చేసేలా గ్రామ పంచాయతీలను ప్రభుత్వం ఆదేశించింది. ప్రతీ వార్డు, గ్రామ పంచాయతీ 85శాతం పచ్చగా కనిపించేలా తీర్చిదిద్దాల్సి ఉంటుంది.

పచ్చదనమే అభివృద్ధికి కొలమానం

గ్రామ పంచాయతీల్లో అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరులో పచ్చదనమే కొలమానంగా ఎంచుకోవాలని ప్ర భుత్వం నిర్ణయం తీసుకుంది. అంతేగాకుండా పచ్చదనం నిర్ణీత శాతం మేరకు కనిపించకపోతే ప్రజా ప్రతినిధులకు పదవీ గండం కూడా వెంటాడనుంది. గ్రామ పంచాయతీల్లో కార్య దర్శికి కూడా ఇదే విధమైన బాధ్యతలను అప్పజెప్పింది. కొత్తగా పంచాయతీ జూనియర్ కార్యదర్శి విధుల్లో చేరిన వారి ప్రమో షన్లకు, పచ్చదనానికి లింకు పెట్టింది. పంచాయతీల పరిధిలో 85శాతం పచ్చ దనం కనిపిస్తేనే వారికి పదోన్నతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

టీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలో టీఆర్ ఎస్, బీజేపీలు తోడు దొంగలుగా వ్యవహారిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌రామచంద్ర కుంతియా మండిపడ్డారు. బయట ప్రత్యర్ధులుగా నటిస్తూ.. లోపల మాత్రం ఇరు పార్టీలు ఒక్కటిగానే వ్యవ హరిస్తున్నాయని శుక్ర వారం ఆయన ఒక ప్రకట నలో విమర్శించారు. ఆర్టీఐ చట్ట సవరణ బిల్లు ఆమో దం విషయంలో ముం దుగా సెలక్షన్ కమిటీకి పంపా లని ప్రతిపాదించిన టీఆర్ఎస్‌ష ఆ తర్వాత అమిత్ షా కేసీఆర్‌కు సవాల్ చేశాక సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడంలో మతలబేంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం నుంచి జరిగే ఇంటింటికి కాంగ్రెస్ జెండాను ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గల్లీలో లడాయ్.. ఢిల్లీలో అలయ్ బలయ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్ఎస్ గల్లీలో లడాయి చేసుకుంటూ.. ఢిల్లీలో మాత్రం అలయ్ బలయ్ తీసుకుంటున్నా యని కాంగ్రెస్ ఎంపీ, టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా హాల్లో మాట్లాడారు. ఆర్టీఐ చట్ట సవరణ బిల్లుకు టీఆర్ఎస్ మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఏమోచ్చింది. బిల్లుకు వ్యతిరేకమని మొదట సంతకం చేసిన తెరాస ఎంపీ కేశవరావు, ఆ తర్వాత ఉపసం హరించుకోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. కేసీఆర్‌పై ఉన్న కేసులు ఎంతవరకు వచ్చాయో బీజేపీ నేతలు చెప్పాల్సిన అవసరం ఉందని, రేవంత్‌రెడ్డి అన్నారు. సహారా ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ కుంభకోణం, బంగారు కూలీ పేరుతో వ్యాపార సంస్థలు, ప్రజల నుంచి వసూలు చేసిన డబ్బులు, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతితో పాటు మనుషుల అక్రమ రవాణా విషయంలో కేసీఆర్‌తో పాటు హరీష్‌రావుపై కేసులు ఏ స్థాయిలో ఉన్నాయో బీజేపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు.

నా హక్కులకు భంగం కలిగిస్తే సహించను

అసెంబ్లీ ఆవరణలోని మీడియా హాల్లో మాట్లాడే అవకావం ఇవ్వకపోతే ఊరుకోనని, అది తన హక్కులకు భంగమని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌కు అసెంబ్లీ కార్యదర్శి మొదటగా అనుమతించలేదు. దీంతో కార్యదర్శిని కలిశారు. పార్లమెంట్ సభ్యుడిగా తనకు అవకాశం ఉంటుందని, తన హక్కులకు భంగం కలిగిస్తే ప్రివిలేజ్ మోషన్‌ను ఇవ్వాల్సి వస్తుందని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. దీంతో చివరకు మీడియా సమావేశానికి అనుమతి ఇచ్చారు.

జాతీయ అధ్యక్షుడు లేని పార్టీ ప్రత్యామ్నాయమా?

హైదరాబాద్, ఆంధ్రప్రభ: రెండు నెలలుగా కాంగ్రెస్ పార్టీకి జాతీయ నాయ కత్వం లేదని, అలాంటి పార్టీ తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీకి ఎలా ప్రత్యా మ్నా యం అవుతుందని భాజపా రాష్ట్రశాఖ ముఖ్య అధికార ప్రతినిధి కృష్ణసాగర్ రావు ప్రశ్నించారు. తెలంగాణలో టీఆర్ఎస్‌కు భాజపా మాత్రమే ప్రత్యా మ్నాయ మన్నారు. భాజపాను విమర్శిస్తూ కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కృష్ణసాగర్‌రావు ఖండించారు.అసెంబ్లీలోగానీ, బయటగానీ ప్రజాసమస్యలపై పోరాడే దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉందో లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజావిశ్వాసం కోల్పోయిందన్నారు.

బల్లాపూర్ కర్మాగారాన్ని పునరుద్ధరించాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బల్లాపూర్ కర్మా గారాన్ని పునరుద్దరించి కార్మికుల కష్టాలను తీర్చాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నిలుపు కోవాలన్నారు. మేడారం సమ్మక్క- సారక్క జాతరకు ముందుగా నిధులు కేటాయించాలని కోరారు. ఈమేరకు సచివాలయంలో సీఎస్‌కు వినతిపత్రం ఇచ్చారు. బల్లాపూర్ కర్మాగారం కార్మికులకు గత ఐదేళ్లుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, జీతాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్లలో 'క్రీమీలేయర్' ఎత్తివేయాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : బీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ విధానాన్ని ఎత్తి వేయాలని ఏఐసీసీ కార్యదర్శి వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. క్రీమీలేయర్‌పై పోరాటం చేయకుండా.. చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పోరాటం చేసినా లాభం ఉండ దన్నారు. మండల్ కమిషన్ అమలులోకి వచ్చి 26 ఏళ్లు అవుతున్నా బీసీలకు రిజర్వే షనన్ను పూర్తిగా దక్కడం లేదన్నారు. ఈ విషయంలో అన్ని పార్టీలు మద్దతివ్వాలన్నారు.

యువత మరో పోరాటానికి సిద్ధం కావాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన కోసం యువజన సమితి నాయకులు ఉధృతంగా ఉద్యమించాలని టీజేఎస్ అధ్యక్షుడు కోదండ రామ్ సూచించారు. పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లా డారు. కేసీఆర్ అప్రజాస్వామిక పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించు కోవడా నికి యువత పోరాటానికి సిద్ధమవ్వాలన్నారు. తెలంగాణ యువజన సమితికి రాష్ట్ర కన్వీ నర్‌గా ఆశప్ప, కో ఆర్డినేటర్- సలీమ్‌పాషా, రాష్ట్ర కో కన్వీనర్లుగా విజయ్ కుమార్, సంజీవ్, కిరణ్, రమణసింగ్, భరత్, మోరే గణేష్, కార్తీక్, రాములును నియమించారు.

అక్బరుద్దీన్‌పై బజరంగదళ్ ఫిర్యాదు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదు చేయాలని సుల్తాన్ బజార్ పోలీస్‌స్టేషన్‌లో బజరంగ్‌దళ్ నాయకులు ఫిర్యాదు చేశారు. అక్బరుద్దీన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఈ నెల 23న కరీంనగర్ సభలో ఓ మతానికి చెందిన వారిపై యువతను రెచ్చగొడుతూ వ్యాఖ్యలు చేశారని, హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించినందుకు అక్బరుద్దీన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నా మాటలను వక్రీకరిస్తున్నారు: అక్బరుద్దీన్ ఒవైసీ

ఎవరి మనోభావాలు దెబ్బతినేలా తాను మాట్లాడలేదని, రాజకీయ ప్రయోజ నాల కోసం తన మాటలను వక్రీకరిస్తున్నారని అక్బరుద్దీన్ ఒవైసీ వివరణ ఇచ్చారు. ఒక్క పదిహేను నిమిషాలు వదిలిపెట్టండి, హిందూ, ముస్లిం జనాభా నిష్పత్తిని సమానం చేస్తానను అంటూ గతంలో తాను చేసిన వ్యాఖ్యలను ఈ సంద ర్భంగా ప్రస్తావించారు. ఆ రోజు ఆ వ్యాఖ్యలు చేయడం వల్లే ముస్లిం ప్రజల్లో ధైర్యం పెరిగిం దని, అప్పటి నుంచీ ఆర్ఎస్ఎస్ ఇంకా భయపడుతోందని వ్యాఖ్యానించారు.

అక్బరుద్దీన్ వ్యాఖ్యలపై ప్రభుత్వం స్పందించాలి

రాష్ట్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టేలా అక్బరుద్దీన్ వ్యాఖ్యలు ఉన్నాయని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ విజయశాంతి అన్నారు. ప్రశాంత పరిస్థితులు నెలకొల్పాల్సిన బాధ్యత సీఎం కేసీఆర్‌పై ఉందని, అక్బరుద్దీన్ విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు.

పంచాయతీ కార్మికుల వేతన జీవో జారీ చేయాలి

హైదరాబాద్, ఆంధ్రప్రభ :గ్రామపంచాయతీ కార్మికులకు సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.8,500 వేతన జీవోను వెంటనే జారీ చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కోరారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ అను బంధ తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. రాష్ట్ర పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పాలడుగు భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సాయిబాబా, ఐఎన్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఎఐయుటిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భరత్,టీఎన్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం. కె. బోసు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలలో ఫెయిలై ఆత్మహత్యకు పాల్పడిన అనామిక కుటుంబానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్ చేయూత నిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో అనామిక తల్లి హారికకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

సింగరేణి లాభం రూ.1,766 కోట్లు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సింగరేణి సంస్థ 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.1,766 కోట్ల నికరలాభం ఆర్జించింది. గత ఏడాదికన్నా లాభాల్లో 50 శాతం వృద్ధి సాధించగా, ఉత్పత్తి రికార్డు స్థాయిలో 644 లక్షల టన్నులు సాధించింది. అలాగే 670 లక్షల టన్నుల బొగ్గు రవాణాచేసి రూ.25,828 కోట్ల వ్యాపారం చేసినట్లు కంపెనీ తెలిపింది. సింగరేణి చైర్మన్,ఎండీ శ్రీధర్ అధ్యక్షతన సింగరేణి భవన్ లో కంపెనీ బోర్డు సమావేశం నిర్వహించారు.

బోనస్ చెల్లింపుపై సీఎంకు వినతి: శ్రీధర్

కార్మికులకు చెల్లించేలాభాల వాటాపై త్వరలోనే సీఎం కు నివేదిస్తానని శ్రీధర్ చెప్పారు. సమిష్టి కృషితో ముందుకు సాగుతున్న కార్మిక సంఘాల నాయకులకు, అధికారులకు, కార్మికులకు, సూపర్‌వైజరీ సిబ్బందికి శ్రీధన అభినంద నలు తెలిపారు. కొత్త గనులకు, ఓబి పనులకు అనుమతులు తదితర విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నట్లు శ్రీధర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు, కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ ఉప కార్యదర్శి పిఎస్ఎల్ స్వామి, డైరెక్టర్ ముఖేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో భారీవర్షాలకు ఓపెన్‌కాస్ట్ గనుల్లోకి నీరు చేరటంతో 22వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. సత్తుపల్లి ఓపెన్ కాస్ట్‌లో పదివేల టన్నులు, గౌతమ్‌పూర్‌లో 12వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయినట్టు సమాచారం. కొత్తగూడెంలో గత రాత్రినుంచి కురుస్తున్న వర్షాలకు సింగరేణి, గౌతంపూర్ ఓపెన్ కాస్ట్ గనుల్లోకి నీరు చేరింది.

ఆగస్టులో అమిత్‌షా టూర్?

- 16లేదా 17న తెలంగాణకు రాక ● క్రియాశీల సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవడమే లక్ష్యం
- మహబూబ్‌నగర్‌లో భారీ బహిరంగ సభ ● భాజపా వైపు మాజీల చూపు.. మున్సిపల్ ఎన్నికలపై దృష్టి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిన భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదులో అగ్రభాగాన నిలవాలని నిర్ణయించింది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మరోమారు వచ్చే అవకాశాలు కనిపిస్తు న్నాయి. ఆగస్టు 16 లేదా 17న అమిత్ షా పర్యటన ఉండవచ్చని సమాచారం. తెలంగాణలోనే తన సభ్య త్వాన్ని పునరుద్దరించుకోవాలని అమిత్ షా నిర్ణయిం చారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈనెల 6న ప్రారంభించిన అమిత్ షా ఈ దఫా తన పర్యటనను మహబూబ్‌నగర్ జిల్లాలో ఏర్పాటు చేయాలని పార్టీ రాష్ట్ర నేతలను ఆదేశించినట్టు తెలుస్తోంది. తన క్రియాశీలక సభ్యత్వా న్ని తెలంగాణలోనే పునరుద్దరించుకోవాలని ఇందుకు కొత్తగా 25 మందికి సభ్యత్వ నమోదు కల్పించాలన్న నిబంధన ఉండడంతో ఆయన తన స్వహస్తాలతో ఈ సభ్యత్వాన్ని ఇవ్వాలని ప్రతిపాదించారు.

తొలివారమంతా సభ్యత్వంపైనే...

ఆగస్టు 1వ తేదీనుంచి 7వ తేదీవరకు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని , పది లక్షల మందికిపైగా కొత్త సభ్యులను చేర్పించాలని రాష్ట్ర నాయకత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పార్టీ విధానాలు, కేంద్రం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తెలియపరిచేందుకు 6,800 మంది నేతల ను రంగంలోకి దింపాలని భాజపా నిర్ణయించింది. వీరు 12 లక్షల కుటుంబాలను కలిసి వారిచేత సభ్యత్వ నమోదు చేయిస్తారని భాజపా నేతలు చెబుతున్నారు. తరచుగా తెలంగాణలో పర్యటించడంతో పాటు జిల్లా, నియోజకవర్గాల కేంద్రాల్లో పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించాలన్న సంకల్పంతో అమిత్ షా ఉన్నట్టు పార్టీవర్గాలు చెబుతున్నాయి.

మున్సిపోల్స్‌కోసం వ్యూహం

మునిసిపల్ ఎన్నికలతో పాటు 2023లో జరిగే శాసనసభ ఎన్నికల్లో పాగా వేసేందుకు ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. బూత్‌ల వారీగా మంచి నాయకత్వాన్ని ఎంపికచేసి వారికి శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించింది. అదేసమయంలో తెలంగాణలో మునిసిపల్ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మెజారిటీ చైర్మన్లను కైవసం చేసు కోవడంతో పాటు నగర పాలక సంస్థలను కూడా తమ ఖాతాలో వేసుకునేందుకు భాజపా భారీ వ్యూహంతో ముందుకు సాగుతోంది. మునిసిపల్ ఎన్నికల్లోపు ఆయా పార్టీల్లో అసంతృప్తులుగా ఉన్న నేతలను గుర్తించి వారిని ఆకర్షించాలని, ఇటీవల జరిగిన మండల, గ్రామ పంచాయితీ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి అపజయం పాలైన వారిని పార్టీవైపు మొగ్గు చూపేలా చర్యలు తీసుకోవాలని అధినాయకత్వం కోరి నట్టు సమాచారం. లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు స్థానాలను కైవసం చేసుకున్న భాజపా, 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్తుతమున్న నాలుగు నియోజక వర్గాలకుతోడు అదనంగా పది నియోజకవర్గాల్లో పాగా వేయాలని అందుకు అవసరమైన యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని నిర్ణయించింది. అమిత్ షా వచ్చేనెల మరో దఫా రాష్ట్రానికి వస్తున్నందున ఆయన ముఖ్య నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేయాలని భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు భాజపాలో చేరుతారన్న ప్రచారం జరుగుతోంది. పెద్దపల్లి మాజీ ఎంపీ, దివంగత కేంద్రమంత్రి జి.వెంకటస్వామి తనయుడు వివేక్ ఇటీవల ఢిల్లీలో అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశ మైన సంగతి తెలిసిందే. తెరాసలో ఉన్న అసంతృప్త నేతలు భాజపాలో చేరేందుకు మొగ్గు చూపుతున్నారని హైదరాబాద్ నగరంలోని మలక్‌పేట నియోజక వర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో తెరాస తరపున పోటీచేసి ఓటమి పాలైన తెరాస నేత ఒకరు భాజపాలో చేరేందు కు తహతహ లాడుతున్నారని ఆ పార్టీవర్గాలు చెబుతున్నాయి. యువతీ యువకులను ఆకర్షించే విధంగా ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని తెరాస పాలనతో విసిగి వేసారిపోయిన వర్గాలతో మమేకమై వారిని పార్టీలోకి ఆహ్వానించాలని కేంద్ర నాయకత్వం ఇప్పటికే సూచించినట్టు సమాచారం. బడుగు, బలహీన వర్గాలు, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక వర్గాల్లో ప్రముఖులను పార్టీవైపునకు తిప్పాలని ఇందుక ు ఆయా వర్గాలకు చెందిన ముఖ్యులతో భేటీ కావాలని రాష్ట్ర నాయకత్వాన్ని ఆదేశించింది. మోడీ ప్రభంజనం మునిసిపల్ ఎన్నికల్లోనూ వీస్తుందని కరీంనగర్, ఖమ్మం, వరంగల్‌తో పాటు కొత్తగా ఏర్పాటయ్యే నగర పాలక సంస్థలన్నింటిపై భాజపా జెండా ఎగురవేయాలని మునిసిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటాలని ఇప్పటికే పార్టీ జాతీయ నాయకత్వం ఆదేశించినట్టు తెలుస్తోంది.

నిధుల కోసం ఢిల్లీకి: ఎస్ఎఫ్‌సీ చైర్మన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: స్థానిక సంస్థలను బలోపేతానికి అవసరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందిం చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరేం దుకు త్వరలోనే ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించినట్టు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రాజేశం గౌడ్ తెలిపారు. ఢిల్లీటూర్‌పై గురువారం ఎస్ఎఫ్‌సీ మెంబర్ సెక్రటరి సురేష్ చందాతో చర్చించి నట్టు తెలిపారు. ఎస్ఎఫ్‌సీ విధుల్లో భాగంగా త్వరలోనే మహబూబ్ నగర్ , జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయాల్లో స్థానిక ప్రజాప్రతి నిధుల సమావేశాలు నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశాల్లో జడ్పీఛైర్మన్లు, కలెక్టర్లతోపాటు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు హాజరవుతారిన ఛైర్మన్ రాజేశంగౌడ్ పేర్కొన్నారు.

ఆగస్టు 2 నుంచి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సీ) మల్టీ టాస్కింగ్ నాన్ టెక్నిక్ పరీక్షలు ఆగస్టు 2 నుంచి 13 వరకు కొన సాగను న్నాయి. పరీక్షలకు సౌత్ (దక్షిణ) రీజన్ నుంచి 2,44,824 మంది దరఖాస్తు చేసుకున్నట్టు ఎస్ఎస్‌సీ డిప్యూటీ సెక్రటరీ ఎస్ రాజలక్ష్మి తెలిపారు. పరీక్షలను మూడు సెషన్లలో ఆన్‌లైన్‌లో నిర్వ హించనున్నారు. ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహి స్తారు. పరీక్షలను 20 నగరాల్లో 40 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. ఏపీ, తెలం గాణతోపాటు కేరళ, తమిళనాడు రాష్ట్రా ల్లోనూ పరీక్షలు జరుగుతాయి.

మానవత్వం చాటుకున్న మంత్రి

- రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకున్న జగదీష్‌రెడ్డి

చివ్వెంల, ప్రభన్యూస్: బాధ్యత గల మంత్రిగా, ప్రజాప్రతి నిధిగా, మంత్రి జగదీశ్‌రెడ్డి మానవత చాటుకున్నారు. కళ్లెదుట జరిగిన రోడ్డు ప్రమాదంపై ప్రత్యేక చొరవ తీసుకొని, బాధితులను ఆసు పత్రికి తరలించి శభాష్ అనిపించుకున్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా, చివ్వెంల మండలం గుంజలూరు వద్ద విజయవాడ నుంచి హైదరాబాద్‌కు అతి వేగంగా వస్తుండగా కారు (టీఎస్ 07జీఎఫ్ 8409) టైరు పంక్చర్ కావడంతో అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఆ సమయంలో కారులో ఇద్దరు యువకులు తీవ్రగాయాలతో ఉన్నారు. డోరుకూడా లాక్ అయింది. సాయం కోసం బాధితులు హాహాకారాలు చేస్తున్నారు. అదేసమయంలో కోదాడ నుంచి సూర్యాపేట వైపు వస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తనవాహన శ్రేణిని రోడ్డు పక్కన నిలిపి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తనతో పాటు ఉన్న కార్యకర్తలు, నాయకులతోపాటు కలిసి జోరు వానలో క్షతగాత్రులను కారులోనుంచి బయటకు తీసి చికిత్స నిమిత్తం సూర్యాపేటక తరలించారు. కారును కార్యకర్తలతో కలిసి రోడ్డుపక్కకు తీయించి మానవత్వం చాటుకున్నారు. మంత్రి శైలిని పలువురు కొనియాడారు.

ప్రభుత్వం స్పందించకపోతే పెన్‌డౌన్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తమపై సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం స్పందించకపోతే పెన్ డౌన్ చేస్తామని వీఆర్వోలు హెచ్చరించారు. శుక్రవారం రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం సమావేశమైంది. సీఎం వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీశాయని, తమ ఉద్యోగాలకే ముప్పు వచ్చిన నేపథ్యంలో పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్‌రావు, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రావు తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే సీఎం దృష్టికి తీసుకెళ్తామని, ఆయనే తమను దొంగలుగా చిత్రీకరిస్తే ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారు.

పసుపు క్లస్టర్ల జాబితాలో నిజామాబాద్, కరీంనగర్

(మొదటిపేజీ తరువాయి)

నిజామాబాద్, కరీంనగర్‌లనూ కేంద్రప్రభుత్వ చేర్చిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వెల్లడిం చారు. క్లస్టర్స్‌లో చేర్చడం వల్ల కోల్డ్ స్టోరేజ్‌లకు కావలసిన సాయం రైతులకు అందనుందని చెప్పారు. పసుప పంట పండించడం, యంత్ర పరికరాల వాడకం, మార్కెటింగ్ వంటి వివిధ అంశాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. శుక్రవారం కృషీ భవన్‌లో వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి అధికారులతో దాదాపు 45 నిమిషాల పాటు విస్తృత స్థాయి సమావేశం జరిగింది. నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌తో పాటు ఇటీవల ఎన్నికల్లో పోటీ చేసిన నిజామాబాద్, జగిత్యాలకు చెందిన రైతులు క ూడా పాల్గొన్నారు. దుక్కి దున్ని, విత్తనాలు నాటిన నాటి నుంచి పసుపు పంట చేతికి వచ్చి మార్కెటింగ్ చేసే దశ వరకు అన్ని అంశాలను ఈ విస్తృత స్థాయి సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఎరువులు, సాగు ఖర్చు, యంత్ర పరికరాల వినియోగం, కూలీల ఖర్చు, దిగుబడి, స్టోరేజ్, మార్కెట్ వ్యవస్థ గురించి అధికారులు, రైతులు, ఎంపీ అర్వింద్ ధర్మపురి చర్చ జరిపారు. పసుపు పంటపై ఢిల్లీలో జరిగిన సమావేశంలో కూలంకషంగా చర్చించామని నిజామా బాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి వెల్లడించారు. ఇది తమకు ఎంతో ఉపయోగపడనుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

టోల్ టాక్స్ మినహాయింపు పొందిన ప్రముఖులెవరోచెప్పండి

హైదరాబాద్, ఆంధ్రప్రభ :వాహనాల యజ మానుల నుంచి టోల్ గేట్ల వద్ద వసూలు చేసే టోల్ టాక్స్ నుంచి మినహాయింపు పొందిన ప్రభుత్వా ధికారులు, రాజ కీయ నాయకులు, హై ప్రొఫైల్ డిగ్ని టరీల జాబితాను సమర్పించాలని పిటిషనర్ తరపు న్యాయ వాదిని హైకోర్టు ఆదే శించింది. ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలు చేసే ముందు వాస్తవికమైన గణాంకాలు, తీర్పు లను కాగితాలపై ఉంచాలని న్యాయ వాదులకు హైకోర్టు సూచిం చింది. ఈ వ్యవహారంలో మెరుగైన ఫలితాల కోసం ఢిల్లీ మరియు ముం బాయి హైకోర్టుల్లో విధులు నిర్వర్తించే న్యాయ వాదుల అడుగు జాడల్లో నడవాలని హైకోర్టు పిలుపు నిచ్చింది. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్, జస్టిస్ షమీమ్ అక్తర్ తో కూడిన డివిజన్ బెంచ్ శుక్ర వారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తదు పరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

స.హ. చట్టానికి సవరణలెందుకు?



- కేసీఆర్, జగన్, నవీన్ పట్నాయక్‌లకు మాడభూషిశ్రీధర్ లేఖలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: సమాచార హక్కు చట్ట సవరణ బిల్లుకు మద్దతివ్వడానికి కారణాలేంటో తెలపాలని ముఖ్యమంత్రి కేసీఆర్, ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌లకు మాజీ ప్రధాన సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్ ఆచార్యులు లేఖలు రాశారు. సమాచార కమిషనర్ల స్వేచ్ఛ, స్వతంత్రతను హరించే బిల్లుకు ఎలా మద్దతు పలికారని ఆయన ప్రశ్నించారు. ముగ్గురు ముఖ్యమంత్రులు వారి రాష్ట్రా ల హక్కులు, సమస్యల కోసం ఎన్నో ఏళ్ళ నుంచి పోరాటం చేశారని ప్రస్తావిస్తూ కొన్ని ప్రశ్నలను ఆయన సంధించారు. రాష్ట్ర సమాచార కమిషనర్ల నియామక, పదవీకాలం తదితర అంశాలలో ఇక రాష్ట్రా లకు అధికారం లేదని, రాజ్యాంగేతర బిల్లుకు మద్దతు పలకడం ద్వారా మీరు ఏమి సాధించారో చెప్పండని ఆయన ప్రశ్నించారు.